www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily

హైదరాబాద్, సంపుటి : 4 సంచిక: 365 ఆదివారం 25-1-2026 ఎడిటర్ : చెంగపొంగు సైదులు పేజీలు : 6 వెల : 5

Published from Khammam,Circulated by Hyderabad, Karimnagar, adilabad, Nizamabad, Warangal, Nalgonda, Mahabubnagar, Khammam


ముగ్గురు సైబర్ నేరస్తులను అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు



4లో..

ఘనంగా ఎంపీ రవిచంద్ర జన్మదిన వేడుకలు



3లో..





## రోజ్‌గార్ మేళాలో... 61 వేల మందికి నియామక పత్రాలు

### వర్చువల్‌గా అందజేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

**న్యూఢిల్లీ జనవరి 24 (భద్రాద్రి న్యూస్) :**

దేశవ్యాప్తంగా శనివారం జరిగిన 18వ రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ 61 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించారు. కొత్తగా వివిధ శాఖల్లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చిన వారికి నియామక పత్రాలను మోదీ వర్చువల్‌గా అందజేశారు. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశవ్యాప్తంగా 45 కేంద్రాల నుంచి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ మొత్తం నియామకాల్లో 49,200 హోంమంత్రిత్వ శాఖ, పారామిలిటరీ దళాలకు సంబంధించినవని తెలిపారు. మహిళా కానిస్టేబుల్స్ భారీగా నియమితులవు తున్నారని, గత 11 సంవత్సరాల్లో ప్రభుత్వం అనేక సౌలభ్య చర్యలు తీసుకున్నందు వల్ల ఇది సాధ్యమైందని వివరించారు. బీఎస్ఎఫ్ మహిళా దళాలు సరిహద్దుల్లో జీరో లైన్ వద్ద ఉద్యోగాలు చేస్తున్నాయని, రిపబ్లిక్ డే పరేడ్‌లో సీఆర్‌పీఎఫ్ పురుష దళానికి మహిళా అసిస్టెంట్ కమాండెంట్ నాయకత్వం వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. రోజ్‌గార్ మేళా కార్యక్రమం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ నిబద్ధతను చాటి చెబుతోందని మోదీ పేర్కొన్నారు. ఈ మేళాల ద్వారా ఇప్పటివరకూ 11 లక్షలకు పైగా నియామక పత్రాలు విడుదల చేశారు. వివిధ మంత్రిత్వ శాఖలు.. హోం వ్యవహారాలు, ఆరోగ్యం, ఆర్థిక సేవలు, ఉన్నత విద్య విభాగాలతోపాటు ఇతర శాఖల్లో ఈ నియామకాలు జరిగాయి. దేశవ్యాప్తంగా ఉన్న యువత ఈ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగ నియామక పత్రాలు స్వీకరించారు.



31 నుంచి పార్లమెంట్

## బడ్జెట్ సమావేశాలు

27న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు

**న్యూఢిల్లీ జనవరి 24 (భద్రాద్రి న్యూస్) :**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను పురస్కరించుకుని పరభుత్వం ఈనెల 27న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. పార్లమెంటు ..మిగతా 2లో



బారాముల్లా ఎంపికి

## కస్టడీ పెరోల్

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల కోసం మంజూరు 2

## కిషన్ రెడ్డి విచారణను...

# స్వాగతించిన కాంగ్రెస్

### సింగరేణి కుంభకోణం అంటూ ఒకరు కథనం.. మరోకరు లేఖ... ఇంకొకరు విచారణ



వీరికి ఉన్న సబంధం ఏమిటో..?

సింగరేణిపై కట్టు కథలు దుష్ప్రచారం తగదు

దీనివల్ల రాష్ట్రానికి పెట్టుబడుల రాక నిలిచిపోతుంది

సైట్ విజిట్ నిబంధన గతంలో ఉన్నదే

అన్ని వ్యవహారాలపై విచారణ జరగాలన్నదే తన అభిప్రాయం

ప్రజాభవన్ మీడియా సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి

**హైదరాబాద్ జనవరి 24 (భద్రాద్రి న్యూస్) :**

నేడు నాలుగు సింగరేణి పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు. సింగరేణి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కొందరు రాతలు రాస్తున్నారని, ఈ నినాదాల వెనుక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయి అంటూ ప్రశ్నలు సంధించారు. అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థపై నిందలు మోపుతూ, కార్మికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని డిప్యూటీ సీఎం ఆగ్రహించారు. శనివారం ప్రజాభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ సింగరేణిపై కట్టుకథలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వంపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. 'ఒకరు కథనం రాశారు, మరొకరు లేఖ రాశారు, ఇంకొకరు విచారణకు ఆదేశించారు, ఈ ముగ్గురికీ ఉన్న సంబంధం ఏంటి' అని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. సింగరేణి అటానమస్ సంస్థ అని, అన్ని నిర్ణయాలు వారే తీసుకుంటారని భట్టి తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రావడం, విచారణ జరిపించడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. సింగరేణిలో తాను వచ్చాకే సైట్ విజిట్ నిబంధన వచ్చిందని ప్రచారం చేస్తున్నారని, నిజాలు బయటకు రావాలని, ప్రజలకు తెలియాలని ..మిగతా 2లో

## టెండర్లు రద్దు చేయడమంటే... అవినీతి జరిగిందని ఒప్పుకోవడమే 2

నిన్నటి సోలార్ కుంభకోణంపై నోరు మెదపని

రేవంత్ బావమరిది విషయంలో దాపరికాలు ఎందుకు

ఎక్స్ వేదికగా మండిపడ్డ హరీష్ రావు



బండి, ధర్మపురిలకు కెటిఆర్

## లీగల్ నోటీసులు

పరువు తీసినందుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్

**హైదరాబాద్ జనవరి 24 (భద్రాద్రి న్యూస్) :**

కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు బిఆరఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. తనపై, తన కుటుంబంపై నిరాధారమైన, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేసినందుకు సంజయ్, అర్వింద్‌లకు విడివిడిగా లీగల్ నోటీసులు జారీ చేశారు. తన రాజకీయ ప్రతిష్ఠను దెబ్బతీసేలా, ప్రజల్లో తనపై ఉన్న నమ్మకాన్ని సడలించేలా వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నట్టు కేటీఆర్ తెలిపారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి అడ్డగోలుగా మాట్లాడిన వీరు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా కేవలం దురుద్దేశం పూర్వకంగా, రాజకీయాల కోసం దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ మేరకు బండి ..మిగతా 2లో

ఆపరేషన్ సింధూర్‌పై

## కాంగ్రెస్‌తో విభేదాలు

కాంగ్రెస్ నియమావళిని ఉల్లంఘించలేదు : ఎంపి శశిథరూర్ 2

అమరావతి మాస్టర్ ప్లాన్..

## టెండర్ నోటిఫికేషన్ జారీ



**అమరావతి జనవరి 24(భద్రాద్రి న్యూస్) :**

అమరావతి రాజధానికి అంతర్జాతీయ విమానాశ్రయం, వరల్డ్ క్లాస్ స్పోర్ట్స్ సిటీ కోసం రెండో విడత భూసవికరణ ప్రారంభమైన దృష్ట్యా సవికృత మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు సీఆర్‌డీఏ శ్రీకారం చుట్టింది. ఇందుకోసం అనుభవం కలిగిన కన్సల్టెంట్ నియామకానికి అంతర్జాతీయంగా టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. టెండర్ షెడ్యూల్ డౌన్‌లోడింగ్ పక్రియ ప్రారంభించి.. ఫిబ్రవరి 6వ తేదీ మధ్యాహ్నం 2 గంటల వరకు గడువుగా నిర్ణయించింది. ఈ నెల 28న సీఆర్‌డీఏ ప్రాజెక్టు కార్యాలయంలో ప్రీ-ప్రపోజల్ భేటీ నిర్వహించనుంది.

## ధరణిలో అక్రమాల గుర్తింపు



త్వరలో 31 జిల్లాల్లో ఫోరెన్సిక ఆడిట్

ధరణి పోర్టల్ లొసుగుల వల్లే రిజిస్ట్రేషన్లలో అక్రమాలు

35 మండలాల్లో 48 మందిపై క్రిమినల్ కేసులు

ధరణి పోర్టల్ అక్రమాలపై ఉన్నతస్థాయి కమిటీ : పొంగులేటి

**హైదరాబాద్ జనవరి 24 (భద్రాద్రి న్యూస్) :**

ధరణి పోర్టల్‌లోని లొసుగులను ఆసరాగా చేసుకొని ప్రభుత్వ భూములను కొల్లగొట్టినవారిని, రిజిస్ట్రేషన్‌ల చలానా సొమ్మును కాజేసినవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని గత ప్రభుత్వంలోని పెద్దలు ప్రభుత్వ భూములను కాజేశారని, దీనిపై సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థతో పైలట్ కింద ఫోరెన్సిక ఆడిట్ నిర్వహించడం జరిగిందని ఇందులో అనేక అవినీతి అక్రమాలు జరిగినట్లు ప్రాధమిక నివేదికలో స్పష్టమైందని ఆయన తెలిపారు. ఈ ఫోరెన్సిక నివేదికను పరిశీలించిన తర్వాత మిగిలిన 31 జిల్లాల్లో కూడా ఫోరెన్సిక ఆడిట్ నిర్వహిస్తామని ప్రకటించారు. శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని అక్రమాలకు పాల్పడిన సంఘటనలపై ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీతో మంత్రి పొంగులేటి సమావేశం నిర్వహించారు. విచారణలో ..మిగతా 2లో

ఫోన్ టాపింగ్... ప్రభుత్వానికి

## దుర్మార్గమైన లక్షణం



ఫోన్ ట్యాపింగ్ దోషులను వదిలేది లేదు

కెసిఆర్ ప్రభుత్వం ఏం చేసినా చూస్తూ ఊరుకోవాలా

సూత్రధారులను, పాత్రధారులను బయటకు లాగుతాం

మంత్రి జూపల్లి స్పష్టీకరణ 2

మున్సిపల్ ఎన్నికలకు

## బిఆర్ఎస్ ఇన్‌ఛార్జ్‌ల నియామకం

మున్సిపాలిటీల వారీగా సమన్వయ కర్తల నియామకం

**హైదరాబాద్ జనవరి 24 (భద్రాద్రి న్యూస్) :**

పురపాలక ఎన్నికల కోసం బిఆరఎస్ ఇన్‌ఛార్జిలను నియమించింది. త్వరలో ఎన్నికలు జరగనున్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీల వారీగా సమన్వయకర్తల జాబితాను ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విడుదల చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ..మిగతా 2లో



# కిషన్ రెడ్డి విచారణను స్వాగతించిన కాంగ్రెస్

**మొదటి పేజీ తరువాయి...**

చెప్పుకొచ్చారు. 2018లోనే సైట్ విజిట్ నిబంధనను కోల్ ఇండియా తీసుకొచ్చిందని, 2021లో ఎనఎమ్‌డీసీ కూడా అమలు చేసిందని డిప్యూటీ సీఎం వెల్లడించారు. 2023లో సింగరేణిలోనూ సైట్ విజిట్ కండీషన్ అమల్లోకి వచ్చిందని, సీఎమ్‌పీడీఐ డాక్యుమెంట్‌లో సైట్ విజిట్ తప్పనిసరని ఉందని చెప్పారు. 2018, 2021లో డిప్యూటీ సీఎం భట్టి లేదని, కాంగ్రెస్ లేదని ఆయన గుర్తు చేశారు. దేశంలోని పలు కేంద్ర, రాష్ట్ర సంస్థలు సైట్ విజిట్ అమలు చేస్తున్నాయన్నారు. రైల్వే, హిందుస్థాన్ కాపర్స్, గుజరాత్ ఇండస్ట్రీస్ పవర్ కంపెనీ, మహారాష్ట్ర ప్రభుత్వ టెండర్లలోనూ ఈ నిబంధన ఉందని భట్టి పేర్కొన్నారు. సైట్ విజిట్ ఎక్కడా లేదన్నట్టు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దురుద్దేశంతో రాసిన ఓ కథనం ఆధారంగా ఒక నేత లేఖ రాశారని, అపోహలు పెరుగుతాయని వెంటనే టెండర్లు రద్దు చేశామని భట్టి తెలిపారు. నైనీ కోల్ బ్లాక్‌లకు బీఆరఎస్ హయాంలోనే టెండర్లు పిలిచారని, దేశంలో ఏ మైనింగ్ యాక్టివిటీలోనూ డీజిల్ సప్లయ్ చేసే పరిస్థితి లేదని చెప్పారు. 2022లో నైనీ బ్లాక్ టెండర్లలో డీజిల్ విధానం మార్చారని వెల్లడించారు. సింగరేణి 25 టెండర్లలో 20 బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఐదు టెండర్లే జరిగాయని ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటివరకు కాంగ్రెస్‌కు సంబంధించిన ఎవరికీ టెండర్లు రాలేదని అన్నారు. సృజన్‌రెడ్డితో సీఎంకు సంబంధాలున్నాయన్న వార్తల్లో నిజం లేదన్నారు. సృజన్ రెడ్డి కంపెనీ ఎండీ దీప్తి రెడ్డి కందాల కూతురు అని, సృజన్‌రెడ్డి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అల్లుడని భట్టి వివరించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుకు అసలు ఏం కావాలని, కేంద్రానికి ఎందుకు లేఖలు రాస్తున్నారని ఉపముఖ్యమంత్రి ప్రశ్నించారు. 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన అన్ని టెండర్లపై విచారణ జరపాలని తనకు లేఖ రాయాలన్నారు. తాడిచర్ల నుంచి నైనీ వరకు అన్నింటిపై దర్యాప్తు చేద్దామని అన్నారు. సీఎం రేవంత్ రాగానే చర్చించి విచారణకు ఆదేశిస్తామని చెప్పారు. తాను ఆస్తులు కూడబెట్టుకోవడానికి రాజకీయాల్లో రాలేదని, బొగ్గు బావుల్లో ఏ రాబందులను వాలనివ్వనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తెలంగాణకు ఆత్మగా ఉన్న సింగరేణిపై కొన్ని కట్టుకథలు వస్తున్నాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. సింగరేణి ఉద్యోగుల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు. సింగరేణిలో మొత్తం 25 కాంట్రాక్టులు జరిగితే.. 20 టెండర్లు బీఆరఎస్ హయాంలోనే జరిగాయని మంత్రి వివరించారు. తెలంగాణకు ఆత్మ సింగరేణి అని అన్నారు. అలాంటి సింగరేణిపై కట్టుకథలు కొన్ని లేఖలు కొన్ని రివ్యూ లు వచ్చాయని మండిపడ్డారు. 42 వేల మంది సింగరేణి ఉద్యోగుల.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు 20 వేల మంది నీ మానసికంగా దెబ్బతీసేలా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా పెట్టుబడులు రాకుండా కట్టుకథల విషపు రాతలు తొలిపలుకు రాతలు తప్పుడు ప్రచారం రాష్ట్ర ప్రభుత్వం పై కావాలని కథనాలు రాస్తున్నారు. రోజుకో కథ వండి వారిస్తున్నారని భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు.ముఖ్యంగా సింగరేణికి సంబంధించిన ఆస్తుల్ని కాపాడాల్సినటువంటి వ్యక్తిగా వీటన్నింటిని చూస్తూ ఉంటే ఏ రాబందులు ఏ గద్దలు ఏ దోపిడి దారుల ప్రయోజనాల కోసమో ఈ కథనాలన్నీ వస్తున్నట్లుగా కనిపిస్తుందన్నారు. ఇటువంటి రాతలతో తెలంగాణకు సంబంధించినటువంటి అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ పైన నిందలు మోపే క్రమంలో ఈ రాష్ట్రానికి సింగరేణికి నష్టం చేస్తున్నారన్న సంగతి మర్చిపోవద్దని గుర్తు చేశారు. సింగరేణి నిర్ణయం మంత్రుల దగ్గరికి రాదు.. అటానమస్ సంస్థ ఇది. మంత్రి మండలి దగ్గరకు కూడా రాదు.. ఇంగితం ఉన్న.. విజ్ఞానం ఉన్న వారు ఇలా రాయరు అని తెలిపారు. పారదర్శకంగా ఉండాలి అనుకోవడమే కాదు.. పారదర్శకంగా ఉండాలి అని వెంటనే టెండర్ రద్దు చేయాలి అని చెప్పానని అన్నారు. హరీష్ లేఖ రాయడం, కిషన్ రెడ్డి విచారణ చేపట్టడం మంచిది అయ్యిందన్నారు. కిషన్ రెడ్డి చర్యలను స్వాగతిస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం. అడ్డగోలుగా ప్రచారం చేసే వాళ్ల బతుకు బయట పడాలని అనుకున్నానని అన్నారు.గత డాక్యుమెంట్ల ఆధారంగానే సింగరేణి టెండర్లు పిలిచింది.నిజం ఇలా ఉంటే భట్టి విక్రమార్క చేసినట్టుగా కథనాన్ని వండి వార్చారని మండిపడ్డారు.



## నాంపల్లి ఫర్నీచర్ షాపులో అగ్నిప్రమాదం

**భారీగా పొగ, మంటలు చెలరేగడంతో ట్రాఫిక్ జామ్**

**హైదరాబాద్ జనవరి 24 (భద్రాద్రి న్యూస్) :**

హైదరాబాద్ నగరంలోని రద్దీ ప్రాంతమైన నాంపల్లిలో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఒక ఫర్నిచర్ షోరూమ్‌లో ఒక్కసారిగా చెలరేగిన మంటలు నిమిషాల వ్యవధిలోనే భవనం మొత్తానికి వ్యాపించాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నాంపల్లి ప్రధాన రహదారిపై ఉన్న ఒక నాలుగు అంతస్తుల కమర్షియల్ భవనంలో ఈ ప్రమాదం సంభవించింది. భవనం కింద ఉన్న సెల్లార్‌లోని హోల్‌సేల్ ఫర్నిచర్ షాపులో మొదట మంటలు ప్రారంభమయ్యాయి. లోపల ఫర్నిచర్ సామాగ్రి అధికంగా ఉండటంతో మంటలు వేగంగా పై అంతస్తుల వరకు వ్యాపించాయి. దట్టమైన పొగలు పరిసర ప్రాంతాలను కమ్మేయడంతో జనం పరుగులు తీశారు. ప్రమాద సమయంలో భవనంలో ఇద్దరు నుండి నలుగురు పిల్లలు చిక్కుకున్నట్లు వార్తలు రావడంతో ఒక్కసారిగా ఆందోళన నెలకొంది. అయితే, అగ్నిమాపక సిబ్బంది రాకముందే స్థానిక యువకులు సాహసించి భవనంలోకి వెళ్లి పిల్లలను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. భవనంలోని మిగిలిన కుటుంబాలను , పక్కనే ఉన్న రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లోని నివాసితులను అధికారులు వెంటనే ఖాళీ చేయించారు. మంటలను అదుపు చేసేందుకు నాలుగు ఫైర్ ఇంజన్లు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. అయితే, భవనం ఇరుకైన సందులో ఉండటం , చుట్టూ సెట్‌బ్యాక్స్ లేకపోవడంతో అగ్నిమాపక యంత్రాలు లోపలికి వెళ్లడానికి వీలు పడలేదు. దీంతో సిబ్బంది పక్కనే ఉన్న భవనాల గోడలపైకి ఎక్కి ప్రాణాలకు తెగించి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. ప్రధాన రహదారిపైనే ఈ ప్రమాదం జరగడంతో నాంపల్లి నుంచి అబిడ్స్ వెళ్లే మార్గంలో భారీగా ట్రాఫిక్ నిలిచి పోయింది. పరిస్థితిని గమనించిన ట్రాఫిక్ పోలీసులు వెంటనే వాహనాల రాకపోకలను ఇతర మార్గాల్లోకి మళ్లించారు. గంటల తరబడి శ్రమించిన అనంతరం అగ్నిమాపక సిబ్బంది మంటలను ప్రాథమికంగా అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో ఆస్తి నష్టం భారీగానే ఉన్నప్పటికీ, ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. నగరంలోని ఇరుకైన ప్రాంతాల్లో అగ్నిమాపక నిబంధనలు పాటించక పోవడం వల్ల ఇలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

## టెండర్లు రద్దు చేయడమంటే... అవినీతి జరిగిందని ఒప్పుకోవడమే

**ఎక్స్ వేదికగా మండిపడ్డ హరీష్ రావు**

**హైదరాబాద్ జనవరి 24 (భద్రాద్రి న్యూస్) :**

బొగ్గు కుంభకోణం విషయంలో అవినీతి ఆరోపణలు రావడంతో నైనీ టెండర్ రద్దు చేశారంటే, స్కాం జరిగినట్లేనని బీఆరఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు.నైనీ వ్యవహారంలో మంత్రి భట్టి మసిబూసి మారేడు కాయ చేస్తున్నారని ఆరోపించారు. సింగరేణిలో సోలార్ స్కాం చేసిన ఆరోపణలపై మౌనం ఎందుకు వహిస్తున్నారని ఆరోపించారు. శనివారం హరీష్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. రేవంత్ రెడ్డి బావమరిది కోసమే ఈ తతంగ మంతానని విమర్శించారు. బొగ్గు కుంభకోణంలో అవినీతి జరగలేదని సూటిగా చెప్పలేక, విషయాలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. నైనీ టెండర్ రద్దు చేయడమే అవినీతికి నిదర్శనమని, అదే తరహాలో పిలిచిన మిగిలిన టెండర్లను ఎందుకు రద్దు చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బొగ్గు కుంభకోణంలో అవినీతి జరగలేదని చెప్పకుండా బీటింగ్ అరౌండ్ ద బుష్ లా ఏదో చెప్పి, మసిబూసి మారేడు కాయ చేసారు. మీరెన్ని సాకులు చెప్పినా కాంగ్రెస్ పాలనలో బొగ్గు కుంభకోణం జరిగింది నిజం. అందులో రేవంత్ రెడ్డి బామ్మర్ది రింగ్ మెన్ గా పాత్ర పోషించింది నిజం. నేను సూటిగా అడుగుతున్నా. ఏ స్కాం జరగకుంటే నైనీ టెండర్లను రద్దు చేస్తున్నట్లు ఎందుకు ప్రకటించారు. నిన్న బయటపెట్టిన మరో కుంభకోణం. సోలార్ పవర్ స్కాం గురించి ఎందుకు ఒక్క మాట కూడా ప్రెస్ మీట్ లో మాట్లాడలేదని నిలదీశారు. నైనీని రద్దు చేసినట్లే మిగతా అన్ని టెండర్లను ఎందుకు రద్దు చేయడం లేదు. సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధనను బిఆరఎస్ మీద నెట్టే ప్రయత్నం చేయడం వల్ల నిజాలు అబద్దాలు అయిపోవు. జరిగిన స్కాంలు, స్కీంలుగా మారిపోవని స్పష్టం చేశారు. సైట్ విజిట్ నిబంధనను 2018లోనే మొదలైందని చెప్పి, దానికి కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఉదాహరణలుగా చెప్పి ఏం చెప్ప దలుచుకున్నారు? అది తప్పు కాకుంటే నైనీ ఎందుకు రద్దు చేసినట్లు, ఇదే సైట్ విజిట్ విధానం సింగరేణిలో కూడా అమలు చేసామని ఇప్పటికైనా ఒప్పుకున్నందుకు ధన్యవాదాలని అన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తిపై విచారణ జరగాలంటే సిట్టింగ్ జడ్జీ లేదా కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సీబీఐ మాత్రమే చేయగలవు అన్న ఉద్దేశ్యంతోనే లేఖ రాసాను. మీరు నిజంగా రేవంత్ రెడ్డి, అతని బావమరిది కుంభకోణం మీద నిష్పక్షపాతంగా విచారణ జరిపిస్తాను అని హామీ ఇస్తే లేఖ రాయడానికి సిద్ధమని హరీష్‌రావు స్పష్టం చేశారు.



## ఫోన్ టాపింగ్ ... ప్రభుత్వానికి దుర్మార్గమైన లక్షణం

**ఫోన్ ట్యాపింగ్ దోషులను వదిలేది లేదు**

**కెసిఆర్ ప్రభుత్వం ఏం చేసినా చూస్తూ ఊరుకోవాలా**

**సూత్రధారులను, పాత్రధారులను బయటకు లాగుతాం**

**మంత్రి జూపల్లి స్పష్టీకరణ**

**హైదరాబాద్ జనవరి 24 (భద్రాద్రి న్యూస్) :**

ఫోన్‌ట్యాపింగ్ కేసులో దోషులను కఠినంగా శిక్షపడేలా చూస్తామని రాష్ట్ర, మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ వ్యవహారంలో ఎవ్వరినీ వదిలి పెట్టమని స్పష్టంచేశారు. ఫోన్‌ట్యాపింగ్ అనేది చాలా దుర్మార్గమని.. దానిని రాజకీయ కక్ష్య అని అనడం సరికాదని ఆయన అన్నారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పద్ధతిలో దర్యాప్తు జరుగుతుందని స్పష్టం చేశారు. ఫోన్‌ట్యాపింగ్ లో పాత్రధారులెవరో, సూత్రధారులెవరో తెలియాల్సి ఉందన్న మంత్రి.దీనిని దిగజారుడు తనమే అంటారని చెప్పుకొచ్చారు. ప్రజాధనంతో నడిచేది విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ అని తెలిపారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఏం చేసినా చూస్తూ ఊరుకోవాలా దర్యాప్తు జరిపించవద్దా అని ప్రశ్నించారు. ఫోన్‌ట్యాపింగ్ కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తామని మంత్రి జూపల్లి తెలిపారు. ఫోన్.. ట్యాపింగ్ అవుతుందని వి.ప్రకాశ్ అనే వ్యక్తి ఆరోజే చెప్పారని ప్రస్తావించారు. ఆరఎస్.ప్రవీణ్ కుమార్ కూడా ఫోన్‌ట్యాపింగ్ అయిందని గతంలో మాట్లాడారని గుర్తుచేశారు. ఐఏఎస్ అధికారులు ఆకునూరి మురళి సైతం ఈ అంశం గురించి మాట్లాడారని చెప్పుకొచ్చారు. మాజీ గవర్నర్ తమిళిసై ఫోన్ కూడా ట్యాపింగ్ జరిగిందని చెప్పారని ప్రస్తావించారు. మాజీ మంత్రి కేటీఆర్ సహా మరి కొందరి ఫోన్లు ట్యాపింగ్ అయ్యుండొచ్చని ఒప్పుకున్నారని జూపల్లి అన్నారు. తెలంగాణ రాష్టం ఏర్పాటు చేసుకున్నది ప్రజల సమస్యలు పరిష్కారం కోసమేనని స్పష్టం చేశారు. కెటీఆర్‌కు 160 సీఆర్పీసీ కింద మాత్రమే నోటీసులు ఇచ్చారని.. నేరస్థులుగా పరిగణించలేదని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. సాక్షిగా సమాచారం కోసమే పోలీసులు కేటీఆర్‌ను విచారణకు పిలిచారన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్‌తో పాటు కీలక పాత్ర పోషించిన కోదండరామ్‌నూ గతంలో అక్రమంగా అరెస్ట్ చేశారని వెల్లడించారు. చట్టం ప్రకారం నోటీసులిచ్చి పోలీసులు విచారిస్తారని చెప్పారు. ప్రభాకర్ రావును అమెరికాకు ఎందుకు వెళ్లిపోయారని నిలదీశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు అమెరికా నుంచి ఇండియాకు వచ్చారని వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల్లో మార్పులు రావడానికి చాలా కారణాలున్నాయని చెప్పారు. పార్టీలకు అతీతంగా అందరూ విచారణకు వచ్చారని మంత్రి జూపల్లి పేర్కొన్నారు.

## బారాముల్లా ఎంపికి కస్టడీ పెరోల్

**న్యూఢిల్లీ జనవరి 24 (భద్రాద్రి న్యూస్) :**

బారాముల్లా ఎంపీ షేక్ అబ్దుల్ రషీద్ అలియాస్ ఇంజినీర్ రషీద్ కు పార్లమెంటు బ్జడెట్ సమావేశాల నేపథ్యంలో కస్టడీ పెరోల్ మంజూరైంది. ఉగ్రనిధుల కేసులో నిందితుడైన రషీద్ ప్రస్తుతం ఢిల్లీలోని తిహాడ్ జైలులో ఉన్నారు. జనవరి 28 నుంచి ప్రారంభమవుతున్న పార్లమెంటు బ్జడెట్ సమావేశాలకు హాజరయ్యేందుకు ఆయనకు అనుమతిస్తూ ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టు కస్టడీ పెరోల్ మంజూరు చేసింది.పార్లమెంటు సమావేశాల్లో హాజరయ్యేందుకు తాత్కాలిక బెయిల్ కానీ, కస్టడీ పెరోల్ కానీ ఇవ్వాలని రషీద్ ఇటీవల కోర్టును కోరారు. దీనిపై సమాధానం ఇవ్వాలని ఎనఐఏకు గతవారం ప్రత్యేక ఎనఐఏ జడ్జి ప్రశాంత్ శర్మ నోటీసులు జారీచేశారు. కోర్టు తాజా ఆదేశాలపై రషీద్ తరఫు న్యాయవాది నిషిత గుప్తా మాట్లాడుతూ, బ్జడెట్ సమావేశాలు జరిగే జనవరి 28 నుంచి ఏప్రిల్ 2 వరకూ అన్ని రోజులూ హాజరయ్యేందుకు కోర్టు అనుమతించిందని చెప్పారు. పార్లమెంటు సెక్యూరిటీతో పాటు పోలీసు సెక్యూరిటీతో ఈ సమావేశాలకు రషీద్ హాజరవుతారని తెలిపారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రనిధుల కేసుకు సంబంధించి 2019లో రషీద్‌ను అరెస్టు చేశారు. విచారణలో ఉండగానే ఆయన 2024 లోక్‌సభ ఎన్నికల్లో బారాముల్లా నియోజకవర్గం నుంచి పోటీ చేసి నేషనల్ కాన్ఫరెన్స్ నేత, మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లాపై 2 లక్షల పైచిలుకు ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. కాగా, రెండు విడతల బ్జడెట్ సమావేశాల్లో భాగంగా తొలివిడత జనవరి 28న ప్రారంభమై ఫిబ్రవరి 13 వరకూ జరుగుతుంది. తిరిగి మార్చి 9న ప్రారంభమై ఏప్రిల్ 2న ముగుస్తుంది. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం పార్లమెంటులో బ్జడెట్ సమర్పణ జరుగుతుంది.

## ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్‌తో విభేదాలు

**న్యూఢిల్లీ జనవరి 24 (భద్రాద్రి న్యూస్) :**

పార్లమెంటులో పార్టీ నియమావళిని తాను ఎప్పుడూ ఉల్లంఘించలేదని కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ అన్నారు. 'ఆపరేషన్ సిందూర' విషయంలోనే తనకు పార్టీతో అభిప్రాయభేదాలున్నట్టు చెప్పారు. అయితే ఈ విషయంలో తాను క్షమాపణ కోరనని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం ఆపరేషన్ సిందూర్‌ను భారత్ చేపట్టింది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ఎండ గట్టేందుకు విదేశాలకు వెళ్లిన కేంద్ర ప్రతినిధి బృందంలో శశిథరూర్ ఉండటం సొంత పార్టీ నుంచి విమర్శలకు దారితీసింది. కేరళ లిటరేచర్ ఫెస్టివల్ సందర్భంగా మీడియా అడిగిన ఒక ప్రశ్నకు శశిథరూర్ స్పందిస్తూ, ఆపరేషన్ సిందూర్ అంశంలో తాను ఒక బలమైన నిర్ణయం తీసుకున్నానని, దానికి కట్టుబడి ఉన్నానని, దానిపై తాను క్షమాపణ కోరనని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌కు ముందు తాను రాసిన ఆర్టికల్‌ను థరూర్‌ను ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఒక రచయితగా పహల్గాం గురించి తాను ఆర్టికల్ రాశానని, ఉగ్రదాడులకు తగిన సైనిక స్పందన ఉండాలని అందులో చెప్పానని, అభివృద్ధిపై దృష్టి సారించిన భారత్ దీర్ఘకాల ఘర్షణలకు వెళ్లకుండా ఉగ్రవాద శిబిరాలను టా÷-గ్గం÷ట్ చేయాలని అందులో పేర్కొన్నానని చెప్పారు. తాను ఏదైతో అభిప్రాయపడ్డానో అదేవిధంగా పాక్ ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేయడం తనకు ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. పార్టీ అధినాయకత్వంతో థరూర్‌కు విభేదాలున్నాయని, రాహుల్ గాంధీ ఇటీవల కొచ్చి వెళ్లినప్పుడు ఆయనకు ప్రాధాన్యత ఇవ్వలేదని, రాష్ట్ర నాయకులు సైతం థరూర్‌ను ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఇటీవల ఊహాగానాలు వెలువడ్డాయి. ఈ పరిణామాలపై థరూర్ సైతం అసంతృప్తితో ఉన్నారని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కాగా, కేరళ అసెంబ్లీ ఎన్నికలపై ఆ రాష్ట్ర నాయకులతో ఏఐసీసీ అధిష్ఠానం శుక్రవారం సమావేశమైంది. దీనికి కూడా శశిథరూర్ గైర్హాజరయ్యారు.

## మున్సిపల్ పోరులో జాగృతి

**ఫార్వర్డ్ బ్లాక్ సింహం గుర్తుపై పోటీకి ఒప్పందం..!**

**హైదరాబాద్ జనవరి 24 (భద్రాద్రి న్యూస్) :**

రాజకీయంగా బలపడడానికి అసవరమైన రీతిలో జాగృతి అధ్యక్షురాలు కవిత అడుగులు వేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఇందుకు అవసరమైన విధంగా పునాదులు వేయాలని చూస్తున్నారు. ఇందులో భాగంగా స్థానిక ఎన్నికల్లో నిలబడాలన్న దిశగా వ్యూహం వేస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ జాగృతి నేతలు స్థానిక సంస్థల ఎన్నికల బరిలోకి దిగనున్నారు. మున్సిపాలిటీలతోపాటు జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికల్లోనూ సింహం గుర్తుతో పోటీ చేయాలని తెలంగాణ జాగృతి నాయకత్వం నిర్ణయించింది. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక పార్టీతో సంప్రదింపులు పూర్తి చేసిన తెలంగాణ జాగృతి నాయకత్వం ఆ పార్టీకి చెందిన సింహం గుర్తుతో ఎన్నికల బరిలోకి దిగాలని నిర్ణయించింది. ఇటీవల జరిగిన చర్చల్లో ఈ అంశంపై ఏఐఎఫ్‌బీ పార్టీ, తెలంగాణ జాగృతి మధ్య సయోధ్య కుదిరినట్లు తెలుస్తోంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇప్పటికే రాజకీయ పార్టీ రిజిస్ట్రేషన్ పక్రియలో వేగం పెంచారు. అయితే, పార్టీ రిజిస్ట్రేషన్ పూర్తి కావడానికి రెండు నుంచి మూడు నెలల సమయం పట్టే అవకాశం ఉందని అంచనా. ఈలోపు రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలతో పాటు జిల్లా, మండల పరిషత్ ఎన్నికల్లోనూ ఏఐఎఫ్‌బీ సింహం గుర్తుతో బరిలోకి దిగాలని జాగృతి నాయకత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ జాగృతి నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆమె వల్ల ప్రధానంగా నష్టపోయేది బిఆర్ఎస్ పార్టీయే. ఇది కాంగ్రెస్‌కు లాభించగలదు. అలాగే బిజెపికి కొంత దెబ్బతినగలదని అంటున్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు బిఆర్ఎస్ ఇన్‌ఛార్జ్‌ల నియామకం

**మొదటి పేజీ తరువాయి...**

ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్‌ను ఒక సీనియర్ నాయకుడికి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఎన్నికల వ్యూహాలను రూపొందించడం సమన్వయకర్తల ప్రధాన బాధ్యత అని కేటీఆర్ తెలిపారు. ఎన్నికల పక్రియ ప్రారంభం నుంచి ముగిసే వరకు నిరంతరం ఆయా మున్సిపాలిటీల్లో అందుబాటులో ఉంటారని చెప్పారు. ఎన్నికల్లో అత్యంత కీలకమైన అభ్యర్థుల ఎంపిక పక్రియలో ఇన్‌ఛార్జిలు కీలక పాత్ర పోషిస్తారన్న ఆయన స్థానిక నాయకత్వంతో చర్చించి, గెలుపు గుర్రాలను గుర్తించి, నివేదికలను ఎప్పటికప్పుడు పార్టీ అధిష్ఠానానికి సమర్పిస్తారని పేర్కొన్నారు. పార్టీ రూపొందించిన ప్రచార కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లడం, బూత్ లెవల్ ఏజెంట్లను సమన్వయం చేయడం వంటి అంశాలను పర్యవేక్షిస్తారని కేటీఆర్ తెలిపారు. ఎన్నికల సరళి, క్షేత్రస్థాయి పరిస్థితిని ఎప్పటికప్పుడు పార్టీ కేంద్ర కార్యాలయానికి నివేదించేలా ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో బీఆరఎస్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

**మొదటి పేజీ తరువాయి...**

బ్జడెట్ సమా వేశాలకు ముందు సంప్రదాయం ప్రకారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 27వ తేదీన పార్లమెంట్‌లోని మెయిన్ కమిటీ రూమ్‌లో ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందని అన్నారు. బ్జడెట్ సమావేశాల్లో చేపట్టనున్న లెజిస్లేటివ్, ఇతర అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. జనవరి 28న ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు ప్రారంభమవుతాయి. జనవరి 28తో ప్రారంభమయ్యే తొలి విడత బ్జడెట్ సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. రెండో విడత బ్జడెట్ సమావేశాలు మార్చి 9న తిరిగి ప్రారంభమై ఏప్రిల్ 2న ముగుస్తాయి. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారంనాడు కేంద్ర బ్జడెట్ 2026-27ను ఉభయసభల్లోనూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెడతారు. సీతారామన్ వరుసగా ప్రవేశపెడుతున్న తొమ్మిదవ బ్జడెట్ ఇది. ఫిబ్రవరి 2 నుంచి 4వ తేదీ వరకూ రాష్ట్రపతి బ్జడెట్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ఉంటుంది. దీనితో పాటు వికసిత్ భారత్ శిక్షా అధిష్టాన్ బిల్లు-2025, ది సెక్యూరిటీస్ మార్కెట్ కోడ్-2025, రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు-2024పై సభలో చర్చ ఉంటుంది. ఈ బిల్లులను తదుపరి పరిశీలన కోసం పార్లమెంటరీ స్థాయీ సంఘానికి లేదా సెలెక్ట్ కమిటీలకు పంపనున్నారు. కాగా, గత శీతాకాల సమావేశాల్లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్రం తీసుకువచ్చిన వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ చట్టంపైనా పార్లమెంటులో చర్చ జరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం చేసిన ఈ మార్పుపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించడంతో పాటు కొత్త చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ప్రచారం సాగిస్తోంది.

## ధరణిలో అక్రమాల గుర్తింపు

**మొదటి పేజీ తరువాయి...**

ఎదురైన అంశాలు,ఎవరి పాత్ర ఎంత తెరవెనుక ఎవరైనా ఉన్నారా రెవెన్యూ అధికారుల పాత్ర ఏమైనా ఉందా వంటి అంశాలపై కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కమిటీ ప్రాథమిక నివేదికను పరిశీలించి మరికొన్ని సలహాలు సూచనలు చేస్తూ మరింత లోతైన విచారణ జరిపి తుది నివేదికను సమర్పించాలని సూచించారు. ధరణి పోర్టల్ ప్రారంభమైనప్పటినుంచి 35వేల లావాదేవీలు జరిగాయని ఇందులో ప్రాథమికంగా 4,848 లావాదేవీల్లో లోటుపాట్లు జరిగినట్లు గుర్తించడం జరిగిందని అయితే విచారణ తర్వాత 1109 డాక్యుమెంట్లకు సంబంధించి సుమారు నాలుగు కోట్లరూపాయిలు ప్రభుత్వానికి చెల్లింపు జరగలేదని కమిటీ సభ్యులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆనాటి ప్రభుత్వం అనాలోచితంగా ఎలాంటి ముందుచూపు లేకుండా ఒక కుట్రపూరితంగా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకొని కొంతమంది అక్రమాలకు పాల్పడితే భూభారతి పోర్టల్ ద్వారా ఆడిట్ నిర్వహించి అక్రమాలను గుర్తించి తక్షణమే ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేపట్టామని తెలిపారు. ఇందుకు సంబంధించి తొమ్మిది జిల్లాల్లోని 35 మండలాల్లో అక్రమాలకు పాల్పడిన 48 మందిపై క్రిమినల్ కేసులు నవెదు చేయడం జరిగిందని తెలిపారు. వాస్తవ పరిస్దితి ఇలా ఉంటే ప్రతిపక్షంలో ఉన్న ఓ నాయకుడు వెయ్యి కోట్ల అవినీతి అని, మరో నాయకుడు పదివేల కోట్లు అని ఇంకొక్కరు భూభారతి పోర్టల్ అవినీతిమయమని నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇదిలావుంటే ఇప్పటికే మొదటి విడతలో నాలుగు వేల మంది శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్స్‌లు జారీ చేయగా ఆదివారం నాడు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో మరో రెండు వేల మందికి లైసెన్స్‌లు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ లైసెన్స్‌డ్ సర్వేయర్లతో రాష్ట్రంలో నక్షా లేని 373 గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, ఇంటిలిజెన్స్ అదనపు డిజి విజయకుమార్ ,ఉన్నతస్థాయి కమిటీ సభ్యులు డిఐజీ ఎమ్. సుభాషిని, సిఎమ్‌ఆర్‌వో మకరంద్, ఏసీబీ ఎస్పీ సింధు శర్మ, సైబర్ క్రైమ్ డిఎస్పీ ఎ. సంపత్, ఎన్ఐసి ప్రతినిధి శ్రీనివాస్ , హోంశాఖ సలహాదారు పి. శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బండి, ధర్మపురిలకు కెటిఆర్ లీగల్ నోటీసులు

**మొదటి పేజీ తరువాయి...**

సంజయ్, అర్వింద్‌లకు కేటీఆర్ తన న్యాయవాదులతో నోటీసులు పంపించారు. కేటీఆర్ కుటుంబం ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్లు సంపాదించిందని, సెలబ్రిటీల ఫోన్లు ట్యాప్ చేశారంటూ ఈనెల 23న నిర్వహించిన ప్రెస్ మీట్‌లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికే బండి సంజయ్‌పై సిటీ సివిల్ కోర్టులో పరువు నష్టం దావా నడుస్తున్నప్పటికీ, మళ్లీ అదే తరహాలో తప్పుడు ఆరోపణలు చేయడం దురుద్దేశపూర్వకమని మండిపడ్డారు. మరోవైపు ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు పంపిన నోటీసులో ఆయన చేసిన వ్యక్తిగత దూషణలను తప్పుబట్టారు. డ్రగ్స్ సేవించడం, సరఫరా చేస్తున్నారంటూ అర్వింద్ చేసిన వ్యాఖ్యలు ఆక్షేపణీయమని పేర్కొన్నారు.

# రేగళ్ల పెద్దతండాలో ఫ్యాక్టరీ?

- **అటవీ భూముల్లో పరిశ్రమ ఎలా?**
- **ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తున్నారా!!**
- **గిరిజన భూములకు మంగళం పాడే ప్రయత్నమా..!?**
- **వైల్డ్ ఫారెస్ట్ అనుమతులు ఎవరు ఇచ్చారు?**
- **ఉద్యోగాల పేరుతో వసూళ్ల పర్వం?**
- **జిల్లా కలెక్టర్ జోక్యం తప్పనిసరంటున్న గిరిజనులు ప్రత్యక్ష పోరాటానికి గిరిజనులు సన్నద్ధం**

**భద్రాద్రి కొత్తగూడెం ,జనవరి 24( భద్రాద్రి న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లిమండలంలోని రేగళ్ల పెద్దతండా లో టెక్స్టైల్ ఫ్యాక్టరీ స్థాపన పేరుతో జరుగుతున్న వ్యవహారం గిరిజన ప్రాంతంలో కలకలం రేపుతోంది. పూర్తిస్థాయి ఏజెన్సీ గ్రామాలతో, దట్టమైన అటవీ ప్రాంతాలతో చుట్టు ముట్టబడి ఉన్న ఈ గ్రామంలో నూరుశాతం గిరిజనులే నివసిస్తున్నారు. ఒకప్పుడు నక్సల్స్ ప్రభావితప్రాంతంగా ఉన్న ఈ గ్రామ ప్రజలు ఉపాధి కోసం వలస వెళ్లిన దశలూ ఉన్నాయి. అయితే, ప్రస్తుతం ఎలాంటి అనుమతులు లేకుండానే అటవీ భూముల్లో ఫ్యాక్టరీ స్థాపించేందుకు కొందరు పెద్దలు శత విధాల ప్రయత్నాలు చేస్తున్నారని గిరిజనులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అడవి, వన్యప్రాణ సంరక్షణ భూములు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో పరిశ్రమ స్థాపన ఎలా సాధ్యమవుతుందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**అటవీ భూముల్లో పరిశ్రమ ఎలా?**

రేగళ్ల పెద్దతండా పంచాయతీ పరిధిలోని మూన్య తండా వద్ద గిరిజనుల సాగులో ఉన్న భూమిని అకస్మాత్తుగా టెక్స్టైల్ ఫ్యాక్టరీ పేరుతో చదును చేయడంపై స్థానికులు ఆందోళనకు దిగారు. ఈ ప్రాంతంలో 95 శాతం మేర బంజారా గిరిజనులు అటవీ భూముల్లో సాగు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టాదారు పాసు పుస్తకాల కోసం కొన్నేళ్లుగా ఎదురుచూస్తున్న గిరిజనులకు ఇప్పటివరకు న్యాయం జరగలేదు. కొంతమంది గిరిజనులు తమ భూముల హక్కుల కోసం న్యాయస్థానాల మెట్లు కూడా ఎక్కారు. గతంలో దొరల ఆధీనంలో ఉన్న భూములను స్వాధీనం చేసుకునేందుకు గిరిజనులు పోరాటాలు చేసినా, డబ్బు బలం ముందు ఓడిపోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గిరిజనుల మధ్య చిచ్చు దొరలు ఇతర ప్రాంతాలకు వెళ్లిన తరువాత, గిరిజనుల భూములను అటవీ హక్కుల చట్టం ప్రకారం వారి పేర్లపై నమోదు చేయకుండా, అదే గ్రామంలో ఉన్న కొంతమంది గిరిజనులను ఉపయోగించి గిరిజనులకు గిరిజనుల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రేగళ్ల పెద్దతండా పరిసర ప్రాంతాల్లో సగానికి సగం అటవీ భూమి ఉంది. కిన్నెరసాని అభయారణ్యం సరిహద్దులో ఉండటంతో వన్యప్రాణ సంరక్షణ నిబంధనలు కఠినంగా ఉన్నాయి. అటువంటి ప్రాంతంలో పరిశ్రమ స్థాపన జరిగితే కాలుష్య ప్రభావంతో గ్రామ జీవనం అస్తవ్యస్తమయ్యే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటివరకు అభివృద్ధి పనులు కూడా అటవీ అనుమతుల లేమితో నిలిచిపోయిన ఈ ప్రాంతంలో, పరిశ్రమలకు ఎలా అనుమతులు వస్తాయనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. టెక్స్టైల్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో ఇంటికో ఉద్యోగం ఇస్తామని కొందరు బినామీలు ప్రచారం చేస్తూ గిరిజన యువత నుంచి వసూళ్లకు తెరలేపినట్లు సమాచారం. ఒక్కొక్కరి వద్ద పది నుంచి పదిహేను వేల రూపాయల వరకు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఫ్యాక్టరీ పేరుతో అమాయక గిరిజన యువతను మోసం చేస్తున్నారని గ్రామస్థులు మండిపడుతున్నారు.

**అనుమతులు లేవు : డీఎఫ్ వో కిష్టగౌడ్**

ఈ వ్యవహారంపై డీఎఫ్ వో కిష్టగౌడ్ స్పందించారు. "రేగళ్ల ప్రాంతంలోని అటవీ భూముల్లో ఎవరికీ పట్టాలు లేవు. గతంలో



హైకోర్టు కూడా ఈ అంశాన్ని త్రోసిపుచ్చింది. అటవీ శాఖ నుంచి ఎలాంటి అనుమతులు, ఎన్ఓసీలు ఇవ్వలేదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అనుమతి లేకుండా ఫ్యాక్టరీ స్థాపన అసాధ్యం" అని తెలిపారు. ఫ్యాక్టరీ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న దళారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అమలులో ఉన్న అటవీ హక్కుల చట్టం,

పీసా చట్టాలను ఉల్లంఘించి ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రయత్నాలు జరుగుతున్నాయని గిరిజనులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి, ఫ్యాక్టరీ పేరుతో జరుగుతున్న వసూళ్లను ఆపాలని, గిరిజన భూములను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధమని హెచ్చరిస్తున్నారు. మొత్తానికి, రేగళ్ల పెద్దతండాలో ఫ్యాక్టరీ పేరుతో జరుగుతున్న ఈ వ్యవహారం గిరిజనుల అభివృద్ధికా? దోపిడీకా? అనే ప్రశ్నలను బలంగా లేవనెత్తుతోంది.

## పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలి : డాక్టర్ నయిమ్ ఖురేషి

**- 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డాక్టర్ నయిమ్ ఖురేషి**



**కొత్తగూడెం అర్బన్, జనవరి 24( భద్రాద్రి న్యూస్):** పత్రికలు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవాలని, ప్రజల సమస్యలను వెలికితీసి వాటి పరిష్కారానికి దోహదపడేలా వార్తలు ఉండాలని డాక్టర్ నయిమ్ ఖురేషి అన్నారు. శనివారం కొత్తగూడెంలోని ఓల్డ్ డిపో వద్ద గల వారి కార్యాలయం లో అక్షరం పత్రిక ఎడిటర్ , ఛైర్మెన్ షేక్ యాకుబ్ పాషా తో కలిసి అక్షరం తెలుగు దినపత్రిక --2026 నూతన సంవత్సర క్యాలెండర్?ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నయిమ్ ఖురేషి మాట్లాడుతూ, అక్షరం దినపత్రిక ప్రజా సమస్యలను వెలికితీసి, వాటి పరిష్కారంలో ముందుండటం అభినందనీయమని తెలిపారు. పత్రికలు సమాజానికి అవసరమైన అవగాహన కల్పించే వార్తలను ప్రచురిస్తూ ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ ఘర్ కార్యదర్శి ఎండీ షరీఫ్ పైడిమర్ల శ్రీనివాస్ రెడ్డి, ఇక్బాల్, జహీర్ అలీ, జుబేద్ ఆలం, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ కార్యదర్శి ఎండీ కరీం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలిక దినోత్సవం




**పాల్వంచ ,జనవరి 24 (భద్రాద్రి న్యూస్):**
బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 24న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో "మహిళా శిశు సంక్షేమ శాఖలిఆధ్వర్యంలో గిరిజన బాలికల వసతిగృహం పాల్వంచ లో ఘనంగా నిర్వహించారు . 18 సంవత్సరాల లోపు ఉన్న బాలికలకు బాలిక హక్కులు, ఆరోగ్యం , పోషణ , చదువు ,చట్టాలపై అవగాహన , టోల్ ఫ్రీ నెంబర్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు గ్రామ, మండల, జిల్లా స్థాయిలోని పాఠశాలలు, కళాశాలల్లో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనిన తెలిపారు . జిల్లాలో బాలికలకు ఏ సమస్య రాకుండా చూసుకుంటాం అని ఏదైనా సమస్య ఉంటే 1098 టోల్ ఫ్రీ నెంబరు ద్వారా సమస్యలను పరిస్కరిస్తున్నట్టు తెలిపారు. కాల్స్ ద్వారా వస్తున్న ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకుంటూ, బాల్య వివాహాలను నివారించడంలో అవగాహన కీలకమని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో పలు చోట్ల బాల్య వివాహాలను అడ్డుకున్నట్లు వివరించారు.లింగ నిష్పత్తి మెరుగుపరచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని .మరియు బాలికలు అన్ని రంగాల్లో ముందుకు రావాలి అని తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనిన , బాలల సంక్షేమ సమితి మెంబర్ సుమిత్ర, బాలికాభివృద్ధి అధికారి అన్నామణి , జిల్లా బాలల సంరక్షణాధికారి హరికుమారి , సోషల్ వర్కర్ లత మరియు సిబ్బంది , చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సందీప్ , మహిళా సాధికారతా కేంద్రం కోఆర్డినేటర్ సంతోష రూప , జెండర్ స్పెషలిస్ట్ సౌజన్య , ప్రియాంక , స్వాతి , మౌనిక , డి డబ్ల్యు ఓ ఆఫీస్ స్టాఫ్ గౌస్ పాషా , హేమ కుమార్ , పాఠశాల సిబ్బంది , వార్డెన్ , విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కృషి వాస్ యాప్‌ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

**- మల్కారం సభలో ప్రసంగించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**దమ్మపేట, జనవరి 24 (భద్రాద్రి న్యూస్):** దమ్మపేట మండల పరిధిలోని మల్కారం గ్రామపంచాయతీ లో కృషి వాస్ యాప్ గురించి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కృషి వాస్. గురించి మాట్లాడుతూ,దేశంలోనే మొట్టమొదటిసారిగా వ్యవసాయానికి అనుగుణంగా మన దమ్మపేట మండలాన్ని సెలెక్ట్ చేయడం జరిగింది. దమ్మపేట మండలంలో ఉన్న వ్యవసాయదారులందరూ, ఈ యొక్క కృషివాస్ యాప్ ను వినియోగించుకోవాలని సూచించారు. తద్వారా ముందుగా వచ్చే రోగాలను గుర్తించి, మందులను సూచించడం ద్వారా సులువుగా పంట పొలాలను కాపాడుకొని అధిక దిగుబడి పొందవచ్చు అని, ఇంట్లో ఉండే మన పంట పొలాల్లో ఏం జరుగుతుందనేది, రోజు మానిటరింగ్ చేయవచ్చని మాట్లాడారు. ఈ కృషి వాస్ ను ప్రజలందరూ సద్వినిగం చేసుకోగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో కృషి వాస్ చైర్మన్ శ్రీకాంత్, కృషి వాస్ టీం మల్కారం సర్పంచ్, రాచరు పల్లి సర్పంచ్ ధనలక్ష్మి, అగ్రికల్చర్ ఆఫీసర్, సెక్రటరీ రవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అన్న ప్రసన్న వేడుకలో పాల్గొన్న మండల తాసిల్దార్, ప్రజాప్రతినిధులు



**కారేపల్లి, జనవరి 24(భద్రాద్రి న్యూస్):** సింగరేణి మండల తాసిల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్?గా విధులు నిర్వహిస్తున్న చీమల రాజశేఖర్ కుమార్తె అన్న ప్రసన్న వేడుకలు రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చీములవారిగూడెం గ్రామంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల తాసిల్దార్? ఏ. రమేష్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు ఎంపీడీవోశ్రీనివాస్, సర్వేర్ కిరణ్ కుమార్, జీపీవోలు, మండల కార్యాలయ సిబ్బంది వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే రేగులగూడెం గ్రామ సర్పంచ్ మూతి వీరస్వామి, పోలంపల్లి మాజీ సర్పంచ్ ధరావత్ భద్రు నాయక్, చాపల సొసైటీ చైర్మన్, రేగులగూడెం ఉపసర్పంచ్?, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పత్రికా ప్రతినిధులు తదితరులు హాజరై చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. సంప్రదాయ పద్ధతుల్లో శాస్త్రోక్తంగా నిర్వహించిన అన్న ప్రసన్న వేడుకలు గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**- గుజ్జ పిఏసిఎస్ ఛైర్మెన్ దోడ యాదిరెడ్డి**



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 24(భద్రాద్రి న్యూస్) :**పాఠశాల బాగుంటనే, గ్రామం బాగుంటుందని, గుజ్జ పిఏసిఎస్ చైర్మన్ దోడ యాదిరెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, నారాయణపురం మండలం, గుజ్జ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్, పిఏసిఎస్ చైర్మన్ దోడ యాదిరెడ్డి గారి పదవి వచ్చిన నుండి ప్రతి సంవత్సరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కి, ఇవ్వడం జరుగుతుంది. ఈ సంవత్సరం వచ్చిన జీతం మొత్తం, 75 వేల రూపాయలతో స్పోర్ట్స్ యూనిఫార్మ్ ఇవ్వడం. జరిగింది. ఈ సందర్భంగా, వారు మాట్లాడుతూ విద్యార్థులు చాలా చక్కగా చదువుకొని, ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ ఎర్ర కవిత మాట్లాడుతూ, ప్రైవేట్ స్కూల్ వెళుతున్న విద్యార్థులతో, మాట్లాడి మన గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హై స్కూల్ కి వచ్చే విధంగా, మన పాఠశాలలో ఎక్కువమంది విద్యార్థులు చదివే విధంగా చేర్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పెంటయ్య, నవీన్ కుమార్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రావు, వెంకన్న, మధుసూదన్, శ్రీనయ్య, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతతో సురక్షితమైన ప్రయాణం సాగించాలి: సత్తుపల్లి ఇన్స్పెక్టర్




**ఖమ్మం ప్రతినిధి ,జనవరి 24 (భద్రాద్రి న్యూస్):** ప్రతి ఒక్కరూ బాధ్యతతో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితమైన ప్రయాణం సాగించాలని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీహరి అన్నారు. కావాలని, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలో భాగంగా పోలీస్ శాఖ నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఏసీపీ వసుంధర యాదవ్ పర్యవేక్షణలో శనివారం సత్తుపల్లి పట్టణంలోని జీవి షాపింగ్ మాల్ లో పనిచేస్తున్న సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ..అతివేగం.. మద్యం మత్తు.. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీంతో రహదారులు నెత్తురోడుతుండగా విలువైన ప్రాణాలు కోల్పోయి, బాధిత కుటుంబాల్లో విషాదం అలుముకుంటోందని అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ జిల్లాలో ప్రమాదాల నివారణపై దృష్టి సారించిందని, కాబట్టి వాణిజ్య,వర్తక వ్యాపారులు తమ వద్ద పనిచేస్తున్న వారికి కూడ తమవంతు భాద్యతగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలన్నారు



## రవన్న కు ఘన నివాళి


**ఖమ్మం ప్రతినిధి ,జనవరి 24 (భద్రాద్రి న్యూస్):**
ఖమ్మం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత పరిటాల రవీంద్ర గారి 21 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు, హడ్ హక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్ మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం జిల్లా పెనుగొండ నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి క్యాబినెట్ మంత్రిగా పనిచేశారని. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో ఆంధ్రప్రదేశ్ లో అనేక సంక్షేమ పథకాలు చంద్రబాబు గారితో కలిసి పనిచేసిన ముఖ్యులు లో ఒకరని వారు చేసిన సేవలను గురించి కొనియాడారు. వీరితోపాటు పెనుగొండ ఉపేందర్, మేకల సత్యవతి, ఎస్వి రమణ, చల్లగుండ్ల రమేష్, కొలికొండ మురళి, కొల్లుపూర్ణ ధామాల శివ, మద్దినేని శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## ముగ్గురు సైబర్ నేరస్తులను అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు



**ఖమ్మం ప్రతినిధి ,జనవరి 24 (భద్రాద్రి న్యూస్):**
ఆన్లైన్లో ట్రేడింగ్,ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించిన రెండు వేర్వేరు కేసుల్లో ముగ్గురిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు కర్ణాటక రాష్టశీ లోని బెంగుళూరు సిటీ లో అరెస్టు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాకు చెందిన వ్యాపారం వేత్త కు ఫోన్ చేసి ఆన్లైన్ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్, ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 30 లక్షలు రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో సైబర్ నిందుతులు మధు (38. సం) రూప (36 సం) జాయింట్ అక్కౌంట్ కి 7 లక్షల వెళ్లినట్లు తెలిపారు. మరో కేసులో ఖమ్మం జిల్లాకు చెందిన ప్రైవేట్ ఉద్యోగికి పార్ట్ టైమ్ జాబ్, ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 9 లక్షలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులోనిందుతుడు సెంథిల్ కుమార్ (46సం) అక్కౌంట్ కు 25 వేల రూపాయిలు వెళ్లినట్లు పేర్కొన్నారు. ముగ్గురు నిందుతులను బెంగుళూరు లో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు.. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డిఎస్పీ, సిహెచ్. ఆర్. వి. ఫణిందర్, ఇన్స్పెక్టర్ నరేశ్ , ఎస్సై లు రశీజిత్ కుమార్ , విజయకుమార్ లను,కానిస్టేబుల్స్ భాను మూర్తి ,కిషన్ రావు , కృష్ణ రావు , నాగేంద్రమ్మ,సుప్రియా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని సీపీ అభినందించారు.

## ఘనంగా ఎంపీ రవిచంద్ర జన్మదిన వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ,జనవరి 24 (భద్రాద్రి న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ అగ్రనేత, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కి జన్మదిన శుభాకాంక్షలు శాలవులతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వడియాల కృష్ణారెడ్డి , మూడు కృష్ణ ప్రసాద్ , ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ , మండల నాయకులు ఆదూరి ప్రసాద్ , శతాకోటి హనుమంతరావు ,అధ్యక్ తూము బాబు, సిరిపూర్ వెంకటేశ్వర్లు రామకృష్ణ , తదితరులు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు.

## రోడ్డు భద్రతను ప్రజా ఉద్యమంగా మార్చడమే "అరైవ్ అలైవ్--2026" ముఖ్య లక్ష్యం




**ఖమ్మం ప్రతినిధి, జనవరి 24( భద్రాద్రి న్యూస్):** రోడ్డు భద్రతను ప్రజా ఉద్యమంగా మార్చడమే "అరైవ్ అలైవ్--2026" ముఖ్య లక్ష్యమని ఏన్కూర్ ఎస్సై సంధ్య తెలిపారు. ప్రభుత్వ పాఠశాల కస్తూర్బా బాలికల విద్యాలయం విద్యార్థుల కోసం రహదారి భద్రతపై ఏన్కూర్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను తాము పాటించడంతో పాటు, ఇతరులను కూడా పాటించేలా ప్రేరేపించాలని పిలుపునిచ్చారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అనే అంశాలను విద్యార్థులకు నిర్దేశించారు. హెల్మెట్ ధరించడం, సీట్?బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అలాగే తప్పుదారి డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. .

## రాజకీయాలలో యువతకు అవకాశం కల్పించాలి



**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 24( భద్రాద్రి న్యూస్) :**
యువతకు రాజకీయాల్లో అవకాశం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నుండి 56వ డివిజన్ టికెట్ ఆశిస్తూ మనుబోతుల సాయి దీప్తి(M TECH) చదువుకున్న గ్రాడ్యుయేట్ అభ్యర్దిగా బరిలోకి దిగబోతున్నారు, కాంగ్రెస్ పార్టీ తమకు అవకాశం కల్పించాలని కోరారు, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసే యువత కు ఎన్నికల్లో అవకాశం కల్పించాలని అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెప్పిన మాటలు గుర్తు చేసారు, కాంగ్రెస్ పార్టీ పెద్దలు 56వ డివిజన్ టికెట్ మాకు కేటాయించి కాంగ్రెస్ యువతకు రాజకీయాల్లో పెద్ద పీట వేస్తున్నట్టు ప్రజలకు తెలియజేయాలనీ కోరారు..

# 'హార్వెస్ట్' కళాశాల విద్యార్థులకు మైనర్ డ్రైవింగ్‌పై అవగాహన సదస్సు

**ఖమ్మం ప్రతినిధి, జనవరి 24 (భద్రాద్రి న్యూస్):-**
నేడు హార్వెస్ట్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థినీ, విద్యార్థులకు ఖమ్మం నగర ట్రాఫిక్ ఏ సి పి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి.ఐ. బి. సత్యనారాయణ , ఎస్.ఐ లు డి.సాగర్, ఎస్.డి. అమీర్ అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏ సి పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. నానాటికీ నగరంలో ట్రాఫిక్ సమస్య విపరీతంగా పెరిగిపోతున్నదని, దేశంలో చాలా వరకు ప్రమాదాలు మద్యం మత్తులో వాహనాలు నడపటం వల్ల, మైనర్లు వాహనాలు నడపటం వల్లే జరుగుతున్నట్టు అధికారులు గుర్తించారన్నారు. కావున మైనర్లుగా మీరు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం. వాహనాన్ని నడుపుతూ పట్టుబడితే ఎంతో భవిష్యత్తు ఉన్న మీ పేరు పోలీసు రికార్డులలో నమోదు అవుతుంది. తద్వార భవిష్యత్తులో ఉద్యోగావకాశాలు, ఉజ్వల భవిష్యత్తును కోల్పోవలసి ఉంటుంది. ఎంతో కష్టపడి చదివిస్తున్న మీ తల్లిదండ్రులకు మీరు తీరని అన్యాయం చేసినవారవుతారు. మానసికంగా ఎంతో వ్యధను అనుభవించవలసి ఉంటుంది. మైనారిటీ తీరిన వెంటనే లైసెన్స్ పొందిన తర్వాత మాత్రమే విధివిధానాలకు లోబడి డ్రైవింగ్ చేయవలసిందిగా తెలియజేశారు. మైనర్లు వాహనం నడుపుతూ పట్టుబడితే కొత్తగా వచ్చిన చట్టం ప్రకారం తల్లిదండ్రులకు కూడా జైలు శిక్ష పడే అవకాశం ఉందని, అదేవిధంగా 25 వేల రూపాయల జరిమానాతో, మూడు సంవత్సరాల జైలుశిక్ష మరియు 25 ఏళ్ల వయసు వచ్చే వరకు లైసెన్స్ పొందకుండా ఆంక్షలు విధించడం జరుగుతుందన్నారు. విద్యార్థులుగా ఎంతో భవిష్యత్తు ఉన్న మీరు మైనారిటీ తీరకుండా వాహనాలు నడపడం చట్టరీత్య నేరం అని తెలియజేశారు. బాధ్యతాయుత పౌరులుగా మెలగవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో



హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. రవిమారుత్ పాల్గొన్నారు. ఎంతో విలువైన సమాచారాన్ని విద్యార్థినీ, విద్యార్థులకు అందజేసిన పోలీస్ కమీషనరేట్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. బాధ్యతాయుత పౌరులుగా మెలగవలసిందిగా విద్యార్థినీ, విద్యార్థులకు తెలియజేశారు.

## ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, ఇతరులకు అవగాహన కల్పించండి

**- ఖమ్మం అర్బన్ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్**



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 24 (భద్రాద్రి న్యూస్):**
విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను తాము పాటించడంతో పాటు, ఇతరులను కూడా పాటించేలా ప్రేరేపించాలని ఖమ్మం అర్బన్ ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ అన్నారు. శనివారం రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా, తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ చేపట్టిన "అరైవ్ అలైవ్ క్యాంపైన్--2026" కార్యక్రమంలో భాగంగా, నగరంలోని ఇన్ ఫీల్డ్ స్కూల్ విద్యార్థులకు ఖమ్మం అర్బన్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఒక చిన్న ట్రాఫిక్ ఉల్లంఘన ఒక ప్రాణాన్ని అంతం చేయగలదని అన్నారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అనే అంశాలను విద్యార్థులకు నిర్దేశించారు. హెల్మెట్ ధరించడం, సీట్?బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అలాగే తప్పుదారి డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల ద్వారా కుటుంబ స్థాయిలో ప్రవర్తనా మార్పు తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు హాజరై సహకరించారు.

# పాఠశాల అభివృద్ధికి నడుం బిగించిన యువత

**- మనబడి ని మనమే బ్రతికించుకుందాం**
**- వేదిక ,గ్రంథాలయం నిర్మించుకుందాం ఏజెన్సీ ప్రాంత యువకుల వినూత్న కార్యక్రమం**
**- పాఠశాలల పరిరక్షణ కమిటీ (పి పి సి)**
**- సంకల్పం సాధనే మా ధ్యేయం గా**
**- ప్రైవేట్ బడులు వద్దు ప్రభుత్వ బడులే ముద్దు**
**- ప్రతి విద్యార్థి పోటీ పరీక్షకు సిద్ధం చేస్తున్నాం**
**- లక్ష్మీదేవి పల్లి మండలం మైలవరం గ్రామం**
**- యువకులపై అందిస్తున్న " భద్రాద్రి న్యూస్ ప్రత్యేక కథనం**

**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 24 (భద్రాద్రి న్యూస్):**
ఇక్కడ ఓనమాలు తడబడుతున్నాయి వెక్కిరిస్తున్న మొండి గోడలు చీకటిని అలుముకున్న తరగతి గదులు కూలెందుకు సిద్ధంగా ఉన్న భవనాలు అరకొర వసతులతో కూడిన సర్కారు బడులు .ఆ బడుల రూపురేఖలు మార్చేందుకు దశ దిశ నిర్దిష్టకులుగా కంకణబద్ధులై నడుం బిగించారు ఆ యువకులు. పాలేరు కొడుకు పాలేరుగా కూలివాని కొడుకు కూలివానిగా ఉండిపోరాదనే సంకల్పం వారి బడులు నాటుకుంది మహా యజ్ఞానికి నాంది పలికింది ఊరుకోసం భూతమిస్తూ మన ఊరి బడి మనదే బాధ్యత అంటూ భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచేందుకు ఆ యువకులు చేస్తున్న మహా యజ్ఞానికి తాము సైతం భాగస్వామ్యం అంటూ పల్లె జనం గుండెల చిరస్థాయిగా నిలిపే ప్రయత్నం చేస్తున్న ఏజెన్సీ ప్రాంతం నవతరం లక్ష్మీదేవి పల్లి మండలం మైలారం గ్రామ యువకులపై" భద్రాద్రి న్యూస్" అందిస్తున్న ప్రత్యేక కథనం.

**బడిని బాగు చేసి చిన్నారుల బతుకులను సన్మార్గంలో పయనింపజేసేందుకు చేసిన తొలి ప్రయత్నం విజయాన్ని సమకూరాలని ఆశిద్దాం**

**అసలు కథ ఏమిటంటే...**

శిథిలమై పోతున్న బడులను బ్రతికించుకోవడం పిల్లలు దాగిన సృజనాత్మకతను పెంపొందించడం ఆర్థిక భారం కాకుండా చూడటం తల్లిదండ్రులను ప్రోత్సహించడం ప్రైవేటు బడులు వద్దు ప్రభుత్వ బడిలే ముద్దు అంటూ ప్రచారాన్ని పల్లెల్లో చేపట్టడం

### వేదిక, గల్లాపెట్టి చేపడుతున్న వినూత్న కార్యక్రమం... తేజావత్ మురళి



విద్యార్థుల్లో దాగిన భయాన్ని నిర్మూలిస్తూ స్వచ్ఛందంగా మాట్లాడాలని వారిలో ఉన్న నుణ్యత భావాన్ని రూపుమాపి నిస్సందేహంగా గర్వంగా అందరితో మాట్లాడేందుకు ప్రభుత్వ పాఠశాలలో వేదికను నిర్మిస్తున్నామని అందుకు కావలసిన ఆర్థిక భారాన్ని విద్యార్థుల భరించాలని ప్రతి విద్యార్థి రోజు ఒక రూపాయి చొప్పున ప్రతి పాఠశాలలో పిపిసి ఏర్పాటు చేసిన గల్లపెట్టను సద్వినియోగం చేసుకుంటారని ఆశిస్తున్నాం

### సంకల్పం సాధనే మా ధ్యేయం
### నునావత్ విజయ్ కుమార్( కార్యక్రమ రూపశిల్పి)



ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూసి మోసపోవడం కన్నా కనిపించిన తల్లిదండ్రులు ఓనమాలు నేర్పిన బడులు బతుకుతెరువు చూపిన ఉన్న ఊరు వాటన్నిటినీ స్వయంగా అభివృద్ధి పరచడమే పి పి సి సంకల్ప సాధనే మా ధ్యేయం

సమాజంలో అన్ని రంగాల్లో మేము ఎవరికి ఏమి తక్కువ కాదంటూ ప్రభుత్వ బడి పిల్లలు బేసి అనిపించుకునేలా వారిలో మనోధైర్యాన్ని పెంచడం ప్రశ్నించే తత్వాన్ని సగర్వంగా అలవర్చుకోవడంతో ప్రత్యేకంగా పాఠశాలలో వేదికను నిర్మించడం మనబడి మనదే బాధ్యత అంటూ యువకులు ప్రోత్సహించడం పాఠశాలను బలోపేతం చేసి స్వయంగా గ్రామసైకిల్ సైనికుల పని చేయడం ముమ్మర ప్రచారణ చేపట్టి మళ్లీ బడికి రా నేస్తం అంటూ సెలవుల్లో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టడం వంటి కార్యక్రమాలు ఈ యువకులు స్వచ్ఛందంగా చేపట్టారు అందరూ చదవాలి అందరూ ఎదగాలి నినాదంతో మొదలుపెట్టిన ఈ మహా యజ్ఞం పాఠశాలలో గ్రంథాలయం స్వయంగా నిర్మాణాన్ని ఏర్పాటు చేయడం పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నిధిలో చేయడం వంటి కార్యక్రమాలను వినూత్నంగా చేపడుతున్నారు.

**పాఠశాలల పరిరక్షణ కమిటీ (పి పి సి)**

మనకు ఓనమాలు నేర్చిన నేర్పిన గురువులను గౌరవిస్తూ మన ప్రభుత్వ బడిని మనమే బ్రతికించుకోవాలంటూ ప్రచారం చేపట్టి అవగాహన కార్యక్రమాలను ఊరూరా విజయవంతంగా చేపట్టి ప్రతిరోజు క్రమం తప్పకుండా ఒక్కో విద్యార్థి ప్రతిరోజు పాఠశాలలకు వచ్చి స్వచ్ఛందంగా ఒక్క రూపాయి గళ్ళపెట్టెలో వేయాలని అదే డబ్బుతో మౌలిక సదుపాయాలు కల్పన చేపట్టడం వంటి కార్యక్రమాలను వినూత్నంగా నిర్వహిస్తున్నారు. విద్య అందని ద్రాక్ష కాదని ఆ నినాదాన్ని మార్చుతూ అందుబాటులో అవకాశాల్ని అందుబుచ్చుకొని ఒక కమ్మనైన పండు అని నేర్పించుకోవాలని సంకల్పంతో ముందుకు పోతున్నారు ప్రభుత్వాలు ఉపాధ్యాయులు

### ప్రైవేట్ బడులు వద్దు ప్రభుత్వ బడులే ముద్దు
**: తేజావత్ హరిబాబు**



విద్యార్థుల తల్లిదండ్రులకు రంగుల ప్రపంచాన్ని చూపెడుతూ బోధనలు నాణ్యత లేని ప్రైవేట్ బడులను ప్రోత్సహించకుండా అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తూ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత విద్యాబోధన చేపట్టి ప్రభుత్వం బడులను ప్రోత్సహిస్తారని ప్రతి విద్యార్థి ప్రభుత్వ బడిలో చేర్పించాలని అందుకు ప్రతి తల్లిదండ్రుల్లో మార్పు రావాలని ఆశిస్తున్నాం

### ప్రతి విద్యార్థి పోటీ పరీక్షకు సిద్ధం చేస్తున్నాం
**: బానోతు నాగరాజు**



ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు వారి భవిష్యత్ తరాలకు ముందు చూపుగా ప్రతి పోటీ పరీక్షకు హాజరయ్యే విధంగా పి పి సి సభ్యులందరం ప్రతి విద్యార్థిని సిద్ధం చేస్తున్నామని అందుకు ఉపాధ్యాయులు ప్రభుత్వాలు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరుకుంటున్నాం.

### మా వంతు సహకారం అందిస్తాము:
### సిపిఐ నాయకుడు డి.లక్ష్మీపతి మైలారం



మైలారం యువత చేపట్టిన మహా యజ్ఞానికి నా వంతు సహకారం అందిస్తానని సిపిఐ నాయకుడు తెలిపారు ఈమాత్ర కార్యక్రమానికి అందరూ చేయూతనివ్వాలని కోరారు అందరూ చదవాలి అందరూ ఎదగాలని నినాదానికి స్వాగతిస్తున్నామన్నారు.

సంపూర్ణ సహకారం అందిస్తే కారణ చరణ ఆశించినంత ముందుకు తీసుకెళ్తామని చెప్తున్నారు ఇలా...

### సంపూర్ణ సహకారం అందించాలి..
**: వజ్జరాజు**



పూర్తిగా నక్సస్ ప్రభావిత గ్రామమైన మైలారంలో చదువుకున్న యువకులు చేపట్టే ఈ మహా యజ్ఞానికి ప్రతి ఒక్కరు సంపూర్ణ సహకారాలు అందించాలని ప్రభుత్వ బడులు బ్రతికుంటేనే ప్రతి విద్యార్థి ప్రయోజకుడు అవుతారని విద్యార్థులు తల్లిదండ్రులు ఆ పాఠశాలలపై నమ్మకం కలిగి ఉండాలని ఆ యువకులు చేస్తున్న కార్యక్రమ ప్రచారం విజయవంతం కావాలని సంపూర్ణ సహకారం అందించాలని కోరుతున్నాం.